





సత్తుపల్లి రూరల్ : పాలాల్లో ఇసుక మేటలు, బేతుపల్లి వరద తాకిడికి రామానగరం-గంగారం మధ్యలో తెగిన రోడ్డు, కారేపల్లి : నేలకొరిగిన వరి పంట



పెనుబల్లి : పూర్తిగా నేలమట్టమైన వరి

# అకాల వర్షం.. అపార నష్టం



తల్లాడ : తడిసిన వరి పనలను చూపుతున్న రైతులు

- **అలుగుపోస్తున్న బేతుపల్లి చెరువు**
- **తుపాన్ బీభత్సంతో రైతుల కుదేలు**
- **వర్షానికి దెబ్బతిన్న పొలాలు, తోటలు**

తుపాన్ కారణంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గం అతలాకుతలమైంది. ఒక్క సత్తుపల్లి మండలంలోనే 158.2 మి.మీ వర్షం కురిసింది. వరద నీరు చేరి బేతుపల్లి చెరువు అలుగు పోసింది. దీంతో 50 టన్నులకు పైగా చేపలు కొట్టుకుపోయాయి. రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లింది. మండలంలోని ముంపు ప్రాంతాలను అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్బీ సీఐ సతీశ్, ఆర్డీవో అశోకచక్రవర్తి, సీఐ మోహనబాబు పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. కిష్టాపురంలో ఓ బాతుల పెంపకందారుడికి చెందిన 13 వేలకు పైగా బాతులు నీట మునిగి మృత్యువాత పడ్డాయి. పెనుబల్లి, వేంసూరు, కారేపల్లి మండలాల్లో పలుచోట్ల రైతులు సాగు చేస్తున్న వరి నేలమట్టమైంది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. పత్తి తడిసి నల్లగా మారింది. మిరప తోటల్లో మొక్కలు నేలావాలి విరిగిపోయాయి. కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, కొండవనమాల, కాచారం, మునగాల, పల్లిపాడు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఏవో బాలాజీ బుధవారం ఏఈవోలతో పరిశీలించారు. తుపాను కారణంగా తల్లాడ మండలంలో 99 మి.మీ వర్షపాతం నమోదైంది. కొత్త వెంకటగిరి మధ్య రామచంద్రాపురం వాగు, గంగదేవిపాడు వాగు, కుర్నవల్లి వాగులు ఉధృతంగా ప్రవహించడంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ముంపు ప్రాంతాలను ఎస్సై సురేశ్, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి పరిశీలించి ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. **- నమస్తే నెట్‌వర్క్**









కొణిజర్ల : నేలకొరిగిన వరి పైరు, మొక్కజొన్న పంట, వైరారూరల్ : దాచాపురం గ్రామంలో నీట మునిగిన వరి పనలను చూపుతున్న రైతులు, కారేపల్లిలో.. :

## మాజీ ఎమ్మెల్యే సండ్రను కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



ఎమ్మెల్యే 'తెల్లం'ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, భద్రాచలం, డిసెంబర్ 6 : భద్రాచలం ఎమ్మెల్యేగా ఎన్నికైన తెల్లం వెంకట్రావు బుధవారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఖమ్మంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెల్లం వెంకట్రావుకు సండ్ర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ తాతా మధు, నాయకులు కూసంపూడి రామారావు, చింతనిప్పు కృష్ణచైతన్య, పాలెపు రామారావు, గుంజా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అడిషనల్ కలెక్టర్ సందర్శన



అధికారులకు సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్

వేంసూరు, డిసెంబర్6 : తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ బుధవారం సందర్శించారు. తుఫాన్ కారణంగా మండలంలోని పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ పాల్గొన్నారు.

## వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

సత్తుపల్లి, డిసెంబర్ 6 : భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం వైద్యసిబ్బందికి సూచించారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్‌ఎంలు ప్రజలకు అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్, కిరణ్‌కుమార్, నవ్యకాంత్, నవ్యశ్రీ, వంశీ, నీలిమ, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం

## త్రివేణి స్కూల్ విద్యార్థులకు అదనపు కలెక్టర్ అభినందన


ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 6: జాతీయస్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీలకు ఎంపికైన త్రివేణి పాఠశాల విద్యార్థులను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అభినందించారు. సైన్స్ కాంగ్రెస్‌కు ప్రాజెక్టుల రూపకల్పనలో ప్రతిభ చూపిన విద్యార్థులు నూతన కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్, డీఈవోలను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు డార్విన్ బాలాజీ, అఖిల్‌రెడ్డి, గైడ్ టీచర్ రోశయ్యలను వారు అభినందించారు. జాతీయస్థాయిలో బహుమతి సాధించాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా పనిచేయాలని, దళిత వర్గాలు ఉన్నత విద్య అభ్యసించడం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. మండలాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. **—నమస్తే నెట్‌వర్క్**



సత్తుపల్లిటౌన్‌లో.. :



కారేపల్లి : నివాళి అర్పిస్తున్న నాయకులు







వైరాటౌన్, రూరల్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు, తాటిపూడిలో..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

వైరాటౌన్, డిసెంబర్ 6 : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని పేర్కొన్నారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.



## 'సింగరేణి డే' ఘనంగా నిర్వహించాలి

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 6: కొత్తగూడెం ప్రకాశం గ్రౌండ్‌లో ఈనెల 23న నిర్వహించే 'సింగరేణి డే'కు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని జీఎం పర్సనల్ బసవయ్య ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని సంస్థ హెడ్డాఫీస్‌లో బుధవారం ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. డిపార్ట్‌మెంట్ల వారీగా ఏర్పాట్లపై చర్చించి సూచనలిచ్చారు. సమావేశంలో జీఎం సివిల్ సూర్యనారాయణ, సూపర్‌బజార్ ఎండీ శామ్యూల్ సుధాకర్, ఏజీఎం పర్సనల్ కె.శ్రీనివాసరావు, డీజీఎం సివిల్ రాజవేఖర్, డీజీఎం మెయిన్ వర్క్‌షాప్ రాజీవ్‌కుమార్, డీజీఎం సేఫ్టీ సోమయాజులు, డీజీఎంలు రాజ్‌కుమార్, చంద్రమౌళి, వైవీఎల్ వరప్రసాద్, కృష్ణమోహన్, ఏసీఎంవో విక్టర్ వందనం పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కేసులో జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6: గంజాయి రవాణా కేసులో నిందితుడి 12 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.శ్యాంశ్రీ బుధవారం తీర్పునిచ్చారు. తెలిసిన వివరాల ప్రకారం.. 2020 జూలై 19న భద్రాచలం టౌన్ ఎస్సై రామయ్య పోలీస్ సిబ్బందితో పట్టణంలో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 2.19 క్వింటాళ్ల గంజాయి తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. నిందితుడు తోకల కుమారస్వామిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా జడ్జి సాక్షులు, ఆధారాలను పరిశీలించి కుమారస్వామి నేరానికి పాల్పడ్డాడని నిర్ధారించి పై విధంగా తీర్పునిచ్చారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

పాల్వంచ రూరల్, డిసెంబర్ 6: పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సారెకల్లు గ్రామానికి చెందిన మడకం పెద దేవ (23) కూలి చేసుకుంటూ భార్యతోపాటు ఇద్దరు పిల్లలను పోషిస్తున్నాడు. దేవకు తన భార్యతో మంగళవారం రాత్రి కుటుంబ పోషణ విషయంలో గొడవ జరిగింది. దీంతో అప్పటికే మద్యం మత్తులో ఉన్న దేవ ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగి స్పృహతప్పి పడిపోయాడు. భార్య అప్రమత్తమై భర్తను కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TATA LPT 3118, MODEL : 2018, TS05UD1234.
Cell:9959346687
D.No.6-2-102/2, ZP center, Near Sidharth Hospital, Khammam-507002

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.